ఆంధ్రజ్యోతి



జయశంకర్ భూపాలపల్లి ములుగు

గురువారం 4 ఏప్రిల్ 2024


బుధవారం ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 38.0°C | కనిష్ఠం : 23.0°C



రంజాన్ వేళలు

ఇఫ్తార్ : గురువారం సా : 6.35 గం..

సహర్ : శుక్రవారం ఉ : 4.45 గం..



వరంగల్‌పై బీఆర్‌ఎస్ గురి!

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - వరంగల్)

వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎంపికను సవాల్ తీసుకున్న బీఆర్ఎస్‌కు.. బలమైన అభ్యర్థిని బరిలో దించి విజయంపై గురి పెట్టింది. అయితే కాంగ్రెస్, బీజేపీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు బీఆర్ఎస్ నుంచి వలస వెళ్లిన నేతలే కావటంతో.. వారిని ఢీ కొట్టే నేతనే ఎంపిక చేసే దిశగా అధినాయకత్వం కసరత్తు చేస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నైరాశ్యంలో ఉన్న గులాబీ శ్రేణుల్లో కడియం ఎపిసోడ్ కసిని పెంచగా.. వరంగల్ స్థానంలో తమ సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఈ క్రమంలో పలువురు నేతలు వరంగల్ బరిలో నిలిచేందుకు అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. వరంగల్ సీటును చాలెంజ్‌గా తీసుకున్న గులాబీ నేతలు బలమున్న నేత కోసం అన్వేషిస్తున్నారు. స్థానికేతర నేతలు కూడా వరంగల్ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తుండటంతో సీటు ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ గులాబీ పార్టీలో నెలకొంది.

అభ్యర్థి ఎంపికపై కసరత్తు

వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి బలమైన అభ్యర్థిని బరిలో దించాలనే ఆలోచనలో బీఆర్ఎస్ అధిష్ఠానం ఉంది. ఇప్పటికే కీలకమైన నేతలు కాంగ్రెస్, బీజేపీల్లోకి వెళ్లారు. అయితే నాయకులు పోయినంత మాత్రాన కేడర్ వెళ్లదని గులాబీ నేతలు నమ్ముతున్నారు. దీంతో పాటు కడియం శ్రీహరి ఎపిసోడ్‌ను ఎన్నికల అస్త్రంగా మలుచుకుని ఓట్ల వేటలో దిగాలనే ఆలోచనలో గులాబీ నేతలున్నారు. ఒకటో తేదీన వరంగల్ పర్యటనకు వచ్చిన హరీ‌శ్‌రావు ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో అభ్యర్థి ఎంపికపై చర్చించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి, వరంగల్ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పేరును కొందరు నేతలు హరీ‌శ్‌రావు దృష్టికెళ్లారు. అయితే జనగామ ఎమ్మెల్యేతో పాటు మరికొందరు నేతలు మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను పోటీలో దించేతే టఫ్ ఫైట్ ఉంటుందని సూచించారు. వీరితో పాటు తెలంగాణ ఉద్యమకారులైన జోరిక రమేష్, బోడా డిన్నా, సిరిమిల్ల సదానందం, నిరంజన్ తదితరులు కూడా టికెట్ ఆశిస్తున్నారని హరీ‌శ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఉద్యమకారులకు భవిష్యత్తు మంచి అవకాశాలు కల్పిస్తామని, ఈసారి వరంగల్ ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకుంటున్నామని, అంగ బలంతో పాటు ఆర్థికంగా బలమైన నేతను బరిలో దించాలని అధిష్ఠానం ఆలోచనగా హరీ‌శ్‌రావు చెప్పినట్లు సమాచారం. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ సైతం వరంగల్‌పై ఫోకస్ చేశారు. మంగళవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో ఫోన్‌లో మాట్లాడి.. టికెట్ విషయమై చర్చించినట్లు సమాచారం. అయితే స్థానికేతరులైన మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, బాల్క సుమన్ కూడా వరంగల్ టికెట్ అడుగుతున్నట్లు తెలుస్తుండగా.. వరంగల్ స్థానం నుంచి పోటీ చేసిన స్థానికేతరులు ఇప్పటి వరకు ఎవరు గెలువలేదని, స్థానికులకే టికెట్ ఇవ్వాలని వరంగల్ జిల్లా ప్రతినిధులు కేసీఆర్‌ను కోరినట్లు తెలిసింది. దీంతో ఒకటి రెండు రోజుల్లో వరంగల్ అభ్యర్థిని ఖరారు చేస్తామని కేసీఆర్ నేతలకు హామీ ఇచ్చినట్లుగా తెలిసింది. మొత్తానికి పెద్ది స్వప్న లేదంటే తాటికొండ రాజయ్యలల్లో ఒక్కరు టికెట్ ప క్కా అనే చర్చ గులాబీ పార్టీ నేతల నుంచి వినిపిస్తోంది.

కుల సమీకరణలపై ఫోకస్

వరంగల్ ఎంపీ స్థానం ఎస్సీ రిజర్వుడు కావటంతో కుల సమీకరణలపై గులాబీ పార్టీ లెక్కలు వేస్తోంది. 18లక్షలకు పైగా ఓట్లున్న వరంగల్ పార్లమెంట్ పరిధిలో దళితుల ఓట్లు సుమారు ఐదు లక్షల వరకు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా మాదిగ సామాజిక వర్గం ఓట్లే, ఆ తరువాత మాల సామాజిక వర్గం ఓట్లున్నాయి. అయితే ఇప్పటికే బీజేపీ మాదిగ సామాజిక వర్గం నేతకు టికెట్ ఇవ్వగా, కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గంలోని ఉప కులానికి చెందిన మహిళ నేతకు టికెట్ ఇచ్చారు. దీంతో బీఆర్ఎస్ ఏ వర్గం వైపు మొగ్గు చూపుతుందనే ఉత్కంఠ పార్టీలో నెలకొంది. మాల సామాజిక వర్గం నుంచి పెద్ది స్వప్న, మాదిగ సామాజిక వర్గం నుంచి తాటికొండ రాజయ్య పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరితో పాటు మరో ఐదారుగురి పేర్లను కూడా అధిష్ఠానం పరిశీలిస్తోంది. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గం నుంచి టికెట్ ఇవ్వగా, బీఆర్ఎస్ కూడా అదే సామాజిక వర్గం నుంచి టికెట్ ఇస్తుందా లేక మాల సామాజిక వర్గం నుంచి టికెట్ ఇస్తుందా అనే చర్చ పార్టీలో జరుగుతోంది. మొత్తానికి గులాబీ పార్టీలో టికెట్ల పంచాయితీ తెరపైకి రావటంతో ఎవరికి దక్కుతుందో అనే ఉత్కంఠ పార్టీలో కనిపిస్తోంది.

బలమైన అభ్యర్థిని నిలిపేందుకు తీవ్ర కసరత్తు

- రోజురోజుకూ పెరుగుతున్న ఆశావహుల సంఖ్య
- నేతలకు సవాల్‌గా మారిన ఎంపిక
- ప్రత్యేక దృష్టి పెట్టిన కేసీఆర్, హరీ‌శ్‌రావు
- పరిశీలనలో పెద్ది స్వప్న, తాటికొండతో పాటు ఐదారుగురి పేర్లు
- సామాజిక సమీకరణలపై లెక్కలు వేస్తున్న అధినాయకత్వం

కడియం ఎపిసోడ్‌తో శ్రేణుల్లో పెరిగిన కసి

తెలంగాణ ఉద్యమానికి మొదటి నుంచి వెన్నుదన్నుగా ఉన్న వరంగల్‌లో 2014, 2016 ఉప ఎన్నికతో పాటు 2019లో వరుసగా మూడుసార్లు బీఆర్ఎస్ గెలిచింది. దీంతో వరంగల్‌లో కొద్దిగా కష్టపడితే గెలిచే అవకాశం ఉందని బీఆర్ఎస్ భావిస్తోంది. ఈ సమీకరణలతోనే స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు మార్చి 13న టికెట్ ఖరారు చేశారు. అయితే అనూహ్యంగా కావ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరటం, ఆ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా ప్రకటన రావటం చకచకా జరిగిపోయాయి. దీంతో గులాబీ శ్రేణుల్లో ఆగ్రహవేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల హన్మకొండలో జరిగిన బీఆర్ఎస్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలు కడియం తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కడియం పార్టీకి వెన్నుపోటు పొడిచారనే భావనలో గులాబీ శ్రేణులున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో కడియంపై ప్రతీకారం కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు కదనోత్సహంతో ఉన్నట్లుగా ఆ సమావేశంలో వ్యక్తమైంది. గత అసెంబ్లీ ఎన్నిల్లో ఓడిపోయి నైరాశ్యంలో ఉన్న గులాబీ కార్యకర్తలకు కడియం ఎపిసోడ్ బూస్టింగ్ ఇచ్చిందనే చర్చ జరుగుతోంది. దీనికి తోడు వరంగల్ ఎంపీ సీటుపై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీ‌శ్‌రావు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే కేడర్‌లో జోష్ నింపేందుకు గత ఆదివారం జనగామ జిల్లాలోని దేవరుప్పల మండలంలో వరి పంటలను పరిశీలించేందుకు కేసీఆర్ పర్యటించగా, మరుసటి రోజు సోమవారం మాజీ మంత్రి హరీ‌శ్‌రావు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు కేడర్‌ను సన్నద్ధం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కీలక నేతల పర్యటనలతో శ్రేణుల్లో జోష్ కనిపించడంతో పాటు కడియం శ్రీహరి ఎపిసోడ్‌తో మనస్తాపం చెందిన కార్యకర్తలు మరింత కసితో పనిచేసి గులాబీ జెండా ఎగురవేస్తామంటూ సవాళ్లు విసురుతున్నారు.

కేసీఆర్, మోదీ మోసాలను ఎండగట్టండి

- రూ.7లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రం
- కరువు పేరుతో కేసీఆర్ నాటకం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ములుగు, ఏప్రిల్ 3: నరేంద్ర మోదీ, కేసీఆర్ ప్రజలకు చేసిన మోసాన్ని ఎండగట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్నారని, పోతూపోతూ రూ.7లక్షల కోట్ల అప్పు మిగిల్చారని దుయ్యబట్టారు. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌కు మద్దతుగా బుధవారం ములుగు మండలం ఇంచర్లలోని ఫంక్షన్‌హాల్‌లో ములుగు, వెంకటాపూర్(రామప్ప) మండలాల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. సీతక్కతోపాటు ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో పదివేల మంది రైతులు చనిపోతే ఏనాడూ స్పందించని కేసీఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 200 మంది రైతులు చనిపోయారని అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. పంటలు ఎండినా, మునిగినా, రైతులు, నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నా ఫాంహౌస్ దాటి పరామర్శకు రాని ఆయన కరువు పేరుతో నాటకమాడుతున్నారని విమర్శించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగానే జలాశయాలు, బోర్లలో నీరు అడుగంటిందని తెలిపారు. అధికారాన్ని కాపాడుకోవడానికి ఫోన్‌ట్యాపింగ్‌కు పాల్పడి భార్యాభర్తల సంభాషణలూ విన్న దుర్మార్గులు బీఆర్ఎస్ నేతలు అని మండిపడ్డారు. రైతుబంధు ఎట్టిపరిస్థితిలోనూ ఆగదన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఫాంహౌస్‌లకు తప్ప మిగతా రైతులందరికీ పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు. గ్రూప్-1 నోటిఫికేషన్, మెగా డీఎస్సీ నిర్వహణతో వేలాది ఉద్యోగాలను భర్తీచేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తప్పుడు విమర్శలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది కాబట్టి కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున అభివృద్ధి చేసుకునే వీలుకలుగుతుందన్నారు.

బీజేపీకి కార్పొరేట్ సంస్థలపై ఉన్న ప్రేమ పేదలపై లేదన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఆ పార్టీ ప్రభుత్వాలను కూల్చుతోందని విమర్శించారు. ఏటా 2కోట్ల ఉద్యోగాల భర్తీ, జన్‌ధన్ ఖాతాలలో రూ.15లక్షలు జమచేస్తామనే హామీలను గాలికి వదిలేసి ప్రజలను మోసం చేశారన్నారు. కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని అన్నారు. రాజీవ్ గాంధీ మరణించిన తర్వాత 33 ఏళ్ల కాలంలో ప్రధాని పదవి కోసం అవకాశం వచ్చినా సోనియా కుటుంబం త్యాగం చేసిందని తెలిపారు. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన పోరిక బలరాం నాయక్ భోళా శంకరుడని, ఆయన కృషితో ములుగు జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం కృషిచేసిన కార్యకర్తలు అదే ఉత్సాహంతో లోక్‌సభ ఎన్నికల్లో పనిచేసి కాంగ్రెస్‌ను కేంద్రంలో నిలబెట్టాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోరిక సాయిశంకర్, జిల్లాలోని బ్లాక్ కాంగ్రెస్, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

కడియం కావ్య విజయానికి కృషి చేయాలి

కాంగ్రెస్ కార్యకర్తలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 3: కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన భూపాలపల్లి మండల, పట్టణ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యను లక్ష మెజారిటీ తగ్గకుండా గెలిపించుకోవాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి మండలం, గ్రామ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ప్రధానంగా దళితులకు మూడెకరాల భూమితోపాటు పేదలకు ఉన్నత విద్య, వైద్య సౌకర్యం అందించ లేదని విమర్శించారు. గత ఏడాది భారీగా వర్షాలు వచ్చి పంటలు నష్టపోయి, పశువులు, మనుషులను కోల్పోతే బాధిత కుటుంబాలను పలకరించిన నాథులే లేరని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవడంతోనే నియోజకవర్గంలోని 128 చెరువుల మరమ్మతులకు ప్రతిపాదనలు పెట్టి అందులో 70 చెరువుల్లో పనులు ప్రారంభించానని అన్నారు. మిగిలిన వాటిలో ఎన్నికల అనంతరం చేపడతామన్నారు. పశువులు కోల్పోయిన మోరంచపల్లి వాసులకు పశువులను అందించామని అన్నారు. నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు 3,500 ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.7లక్షల కోట్లు అప్పుల్లోకి నెట్టేసిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపైనే రూ. లక్ష కోట్లకు పైగా ఖర్చు చేశారని, మిషన్ భగీరథ పేరుతో రూ.72వేల కోట్లు దుబార చేశారని అన్నారు. ఇదంతా దోపిడీకి గురైందని ఆరోపించారు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలు వచ్చాయని కాంగ్రెస్‌ను కేసీఆర్ విమర్శించడం విడ్డూరమన్నారు. తుక్కుగూడలో జరిగే బహిరంగ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకుడు రాహుల్ గాంధీ వస్తున్నారని, దీన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభలో పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తారని తెలిపారు. అనేక త్యాగాలు చేసిన కాంగ్రెస్‌తోనే దేశరక్షణ సాధ్యమన్నారు.

కాంగ్రెస్ రూరల్ అధ్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ కౌన్సిల్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, నాయకులు చల్లూరి మధు, బుర్ర కొంరయ్య, అజ్మీరా జంపయ్య, రవీందర్, చాడా రఘునాథ్‌రెడ్డి, తోట రంజిత్, అంబాల శ్రీనివాస్, భువనసుందర్, రాజారెడ్డి, రాజవీరు, దాట్ల శ్రీనివాస్, భట్టు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీటీసీ కాంగ్రెస్‌లో చేరిక

బీఆర్ఎస్‌కు చెందిన నాగారం ఎంపీటీసీ, వార్డు సభ్యులు, కొంపల్లి గ్రామ కమిటీ సభ్యులు మొత్తం 20 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వారిని పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారు.



భూ సర్వే అధికారుల ముందు నిరసన తెలుపుతున్న రైతులు

నేషనల్ హైవేకు భూములు ఇవ్వం

సర్వేను అడ్డుకున్న రైతులు

చిట్యాల, ఏప్రిల్ 3: జాతీయ రహదారి నిర్మాణానికి తమ భూములను ఇచ్చేది లేదని భూపాపల్లి చిట్యాల మండలంలోని నవాబుపేట రైతులు తేల్చి చెప్పారు. బుధవారం భూసర్వే కోసం వచ్చిన అధికారులను అడ్డుకుని నిరసనకు దిగారు. మంచిర్యాల నుంచి వరంగల్ వరకు నవాబుపేట గ్రామ శివారు పొలాల మీదుగా జాతీయ రహదారి-163 నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. ఈ క్రమంలో చుట్టుపక్కల పలు గ్రామాల్లో భూసర్వేను పూర్తి చేశారు. నవాబుపేటలో 54 మంది రైతులకు చెందిన 53.09 ఎకరాల భూసర్వే నిమిత్తం జాతీయ రహదారులు, ఫారెస్టు, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు చేరుకోగా నిరసన వ్యక్తమైంది. సర్వే చేస్తే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు హెచ్చరించారు. దీంతో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట అధికారులు సమావేశం ఏర్పాటుచేశారు. వ్యవసాయమే తమ కుటుంబాల జీవనాధారమని రహదారి నిర్మాణానికి తమ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని అధికారులకు రైతులు తేల్చి చెప్పారు. 40 ఏళ్లగా బావులు, బోరుమోటార్లు, పైప్‌లైన్ల ద్వారా పంటలు సాగు చేసుకుంటున్నామని, జీవనాధారాన్ని లాక్కుంటే బతికేది ఎలా? అని ప్రశ్నించారు. సమావేశంలో జాతీయ రహదారులు సైట్ ఇంజనీర్ రమేష్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ మొయిన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనిల్‌కుమార్, ఆర్ఐ భాస్కర్ల రాజు, సర్వేయర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మా బిడ్డ పుట్టింటికి వచ్చేసే ప్రమాదం ఉంది : పింగిలి విజయ, రైతు



మాకు నాలుగెకరాల వ్యవసాయ భూమి ఉంది. కూతురు పెళ్లి సమయంలో మూడెకరాలు కట్నంగా ఇచ్చాం. ఇప్పుడు ఆ భూమి జాతీయ రహదారిలో పోతుంది. నష్టపరిహారం ఎంత వస్తుందో అధికారులు చెప్పడంలేదు. బలవంతంగా భూములు లాక్కుంటే మా కూతురు పుట్టింటికి వచ్చేసే ప్రమాదం ఉంది. మాకు భూమికి బదులు భూమి ఇస్తేనే రహదారి నిర్మాణానికి సహకరిస్తాం.

తప్పుల తడకగా భూ రికార్డులు: దువ్వల నర్సయ్య, రైతు



జాతీయ రహదారి ఏర్పాటు కోసం అధికారులు తీసుకొచ్చిన రికార్డులు తప్పుల తడకగా ఉంది. ఒకరి భూమి సర్వే నంబర్‌లో మరో రైతు పేరు ఉంది. మాకు సరైన న్యాయం చేస్తేనే భూ సర్వేకు సహకరిస్తాం. జాతీయ రహదారి ఏర్పాటులో నష్టపోయే కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలి.

బీజేపీ విజయానికి కృషి చేయాలి

రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి

చిట్యాల, ఏప్రిల్ 3: పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ బీజేపీ విజయానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి కోరారు. మండలంలోని జూకల్లు శివారులో ఉన్న ఓ ఫంక్షన్‌హాల్‌లో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల కార్యకర్తల సమావేశం బుధవారం జరగ్గా బీజేపీ పార్లమెంట్ ప్రభారి మురళీధర్‌తో కలిసి కీర్తిరెడ్డి హాజరయ్యారు. వరంగల్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోరం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జిల్లాలో నవోదయ, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కావాలన్నా, భూపాలపల్లికి రైల్వేలైన్ రావాలన్నా, రేగొండ పాండవులగుట్ట, మండలంలోని నైన్‌పాక నాపాక ఆలయం పర్యటక కేంద్రాలుగా రూపుదిద్దుకోవాలన్నా బీజేపీతోనే సాధ్యమన్నారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం పథకాలకు ప్రతి ఒక్కరికీ వివరించాలని కోరారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో జిల్లా నుంచి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని, అందుకోసం కార్యకర్తలను కృషి చేయాలని కోరారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు నిశీధర్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు నాగపూరి రాజమౌళి, వెన్నంపల్లి పాపన్న, రాంచంద్రారెడ్డి, యుగంధీశ్వర్, లింగంపల్లి ప్రసాద్ రావు, మోరె రవీందర్‌రెడ్డి, శేషగిరి, గోపాల్, మాచర్ల రఘు, అనిల్, నారాయణరెడ్డి, వనక్క, సింధు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

ప్రిసైడింగ్ అధికారులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 3: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజు ఆయా కేంద్రాల్లో అధికారులు చేపట్టాల్సిన విధులపై జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో బుధవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పోలింగ్ అధికారులు మాక్‌పోల్ నిర్వహణ, ఈవీఎం యంత్రాల పనితీరు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ల కనెక్షన్లు, వాటి పనితీరు, మరమ్మతు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈవీఎంలకు వీవీప్యాట్ల కనెక్షన్ పకడ్బందీగా చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎం యంత్రాలను పోలింగ్ కంపార్ట్‌మెంట్ ఏర్పాటు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలపై అధికారులు అవగాహన కలిగి ఉండడం ఎంతో కీలకమని అన్నారు. ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలను అధికారులు పాటించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, మహేందర్‌జీ, డీఈవో పాణిని, తహసీల్దార్లు విజయభాస్కర్, రవీందర్, ట్రెయినింగ్ నోడల్ అధికారి జయదేవ్, మాస్టర్ ట్రెయినర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ర్యాండమైజేషన్

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటిదశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్‌లో ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, మహేందర్‌జీతో కలిసి ఆమె ఈవీఎం యంత్రాల మొదటిదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 303 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 378 బ్యాలెట్ యూనిట్లు, 378 కంట్రోల్ యూనిట్లు, 424 వీవీప్యాట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజల అభీష్టం మేరకు వివిధ పక్షాలకు చెందిన అభ్యర్థులు విజయం సాధిస్తారని, ఈవీఎంలపై అనవసరపు వదంతులు, అపోహలు ప్రచారమవుతున్న నేపథ్యంలో మరింత పారదర్శకంగా తీసుకొచ్చేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల కమిషన్ ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు, తాడ్వాయి తహసీల్దార్లు విజయభాస్కర్, తాడ్వాయి తహసీల్దార్ రవీందర్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు విజయ్, అనీస్ ఫాతిమా, ఎన్నికల సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో

పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ భవేష్ మిశ్రా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 3: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకార్యర్థం చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో ఎంపీడీవోలు, ప్రధానోపాధ్యాయులతోపాటు సంబంధిత అధికారులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. విద్యార్థులకు యూనిఫామ్స్, మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం తదితర అంశాలపై సమీక్షించారు. మండల స్థాయిల్లో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఇంజనీరింగ్ అధికారులు సమావేశమై పాఠశాలల్లో కల్పించాల్సిన మౌలిక సౌకర్యాలపై చర్చించాలన్నారు. ప్రతి పాఠశాలలో చేయాల్సిన పనులపై నివేదిక తయారుచేసి అందించాలన్నారు. గ్రామాల్లోని మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టించాలన్నారు. పాఠశాల్లో పరిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలను ఆహ్లాదకరంగా తయారుచేయాలన్నారు. జిల్లాలో ఉన్న 450 ప్రభుత్వ పాఠశాలల్లో 149 పాఠశాలల్లో మౌలిక సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మిగిలిన పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పిస్తామన్నారు. పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను, పూర్తయిన పనులను ఫొటోలు తీసి డాక్యుమెంట్ రూపంలో అందజేయాలన్నారు. హెచ్ఎం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ పేరిట బ్యాంకు ఖాతా తెలిచి నిధులను ఆ ఖాతాలో జమ చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు అందించిన నివేదిక ప్రకారం తక్షణం పనులు ప్రారంభించేందుకు 25 శాతం నిధులను ముందస్తుగా మంజూరు చేస్తామన్నారు. ఏప్రిల్ 13 నాటికి పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

SHATTERING RECORDS అట్లుంటది మనతోని **నేడే** చూడండి




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25,1.10,3.45,4.10,6.20,8.55,11.30
జిఎస్ఎమ్ - మలక్‌పేట 10.00,11.00,2.00,5.00,8.00,11.00
సినిపోలిస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40,4.25,7.15,7.30,10.20,10.35
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
సినిపోలిస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,4.50,7.45,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.30,4.30,7.30,10.30

రేపే బ్రహ్మాండమైన విడుదల
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00,11.45,12.45,2.00,2.45,3.45,5.00,7.35,8.00,10.35,11.00
జిఎస్ఎమ్ - మలక్‌పేట 9.00,9.20,11.45,12.25,12.45,3.10,3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిపోలిస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50,3.45,4.05,7.00,7.20,10.15,10.35
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25,4.10,7.00,7.35,10.30,11.00
సినిపోలిస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50,

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	11.10am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి	10.55am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	1.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	1.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్	7.15pm

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినిపోలిస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	జిఎస్ఎమ్ - మలక్‌పేట	సినిపోలిస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - అమీర్‌పేట
ఉకాస్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
పివిఆర్ - ఎర్రమంజిల్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - ముసారాంబాగ్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అత్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షెహెన్‌షా - చింతల్
ఎస్2 సోమ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మూవీమ్యాక్స్ - మౌలాలి

ఎస్2 - వరంగల్	అలంకార్ 70 - సూర్యాపేట	అశ్విని ఎ/సి - తొర్రూర్	వెంకటేశ్వర - మంచిర్యాల
తిరందాజ్ - కరీంనగర్	శ్రీనివాస ఎ/సి - జగిత్యాల	భువనేశ్వరి ఎ/సి - జిజా	రంగ 70ఎంఎం - వనపర్తి
వేణు - నిజామాబాద్	తిరుమల ఎ/సి - గజ్వేల్	శ్రీనివాస 70 - నర్సాపూర్	పరమేశ్వరి - కొత్తగూడెం
తిరుమల - మహబూబ్‌నగర్	బృందావన్ 70 - ఆర్మూర్	భవాని 70 - కొత్తకోట	వెంకటరమణ - జడ్చర్ల
PVN సినిమా - నల్గొండ	నేషనల్ ఎ/సి - కల్వకుర్తి	న్యూ అశోక - గోదావరిఖని	

NTR CINEMAS - 90301 61717

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

AMB ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	1.15pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	7.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	1.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్	7.20pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎం.పి మాల్ - కాచిగూడ	సినిపోలిస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	జిఎస్ఎమ్ - మలక్‌పేట	సినిపోలిస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - అమీర్‌పేట
ఉకాస్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
పివిఆర్ - ఎర్రమంజిల్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - ముసారాంబాగ్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అత్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షెహెన్‌షా - చింతల్

SBK FILMS - 9849761038/9652052424

రేపే బ్రహ్మాండమైన విడుదల
From the Director of Dorasani



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తార్నాక - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
PVR ఉకాస్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిపోలిస్ - బాలానగర్ 1.00,8.00
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిపోలిస్ - చందానగర్ 1.00,8.00
PVR అత్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm

PVR ఎస్2 - వరంగల్	SVC గోల్డ్ - మంచిర్యాల	నటరాజ్ - నిజామాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల
శ్రీదేవి - హన్మకొండ	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	PVR జెఆర్ మాల్ - ఆర్మూర్	శాంతమహల్ - తాండూర్
శ్రీనివాస 70 - ఖమ్మం	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస 70 - సిద్దిపేట
శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	GHR సినిమా - కోదాడ	ఊర్వశి - గోదావరిఖని
శివ 70 - కరీంనగర్	PVR వేణు - నిజామాబాద్	తిరుమల - సూర్యాపేట	విశ్వరూప - కొత్తగూడెం
			మిరాజ్ సినిమాస్ - రాయచూర్

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm	మేఘా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 6.00pm	11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm	మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm	సుధా - శాలిబండ 7.55pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.55pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.55pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
జిఎస్ఎమ్ - మలక్‌పేట 4.30pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.35pm

BHUVANESHWARI PICTURES

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES **జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్**
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిపోలిస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అత్రియమ్ - గచ్చిబౌలి	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినిపోలిస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	INOX జిఎస్ఎమ్ - మలక్‌పేట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీనరసింహ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షెహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఉకాస్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి			

MYTHRI MOVIE DISTRIBUTORS LLP మరియు మీ అభిమాన థియేటర్లలో

పీపుల్స్‌వార్ బారి నుంచి కడియంను కాపాడింది నేనే..

● ఇతరుల ఎదుగుదలను ఓర్వలేని వ్యక్తి ● శ్రీహరి కడియం మాదిగ వ్యతిరేకి
● లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకే సంపూర్ణ మద్దతు ● ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

వడ్డెపల్లి, ఏప్రిల్ 3: చంద్రబాబు నాయుడి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సందర్భంగా జిల్లాలో ఎన్‌కౌంటర్లు జరుగుతున్న సమయంలో కడియం శ్రీహరిని పీపుల్స్ వార్ టార్గెట్ చేస్తే అతడిని కాపాడింది తానేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. పీపుల్‌వార్ దగ్గర తుపాకుల ఉంటే తమ వద్ద డప్పులు ఉన్నాయని చెప్పి కడియం శ్రీహరి ప్రాణానికి ముప్పు వాటిల్లకుండా చూసింది తానేనన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడారు.

అవకాశవాద రాజకీయాలు కడియం శ్రీహరికి అలవాటేనని, ఇతరుల ఎదుగుదలను ఓర్వలేని వ్యక్తి అని దుయ్యబట్టారు. మోసం, కక్షపూరిత చర్యలు ఆయన నైజమని అన్నారు. దళిత సమాజానికి శ్రీహరి చేసింది శూన్యమేనని, తన ఎదుగుదలకే మాదిగ సామాజిక వర్గాన్ని వాడుకున్నాడని ఆరోపించారు. టీడీపీలో మంత్రిగా ఉన్నప్పుడు దళితుడైన మోత్కుపల్లి నర్సింహులును, బీఆర్ఎస్‌లోకి వచ్చిన తర్వాత డాక్టర్ తాటికొండ రాజయ్య, అరూరి రమేశ్, ఎంపీ పసునూరి దయాకర్‌లను ఎదుగకుండా కుట్ర చేసిన ఘనత కడియం శ్రీహరికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో డిప్యూటీ సీఎం, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా పదవులను అనుభవించిన కడియం శ్రీహరి.. ఆ పార్టీకే ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారని అన్నారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన తర్వాత సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌కు, కాంగ్రెస్ సీనియర్ నేతలు దొమ్మటి సాంబయ్య, సింగపురం ఇందిర, డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, డాక్టర్ పరంజ్యోతి తదితరులు వరంగల్ లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్‌పార్టీ నుంచి ఆశిస్తే తన కూతురైన కడియం కావ్యకు టికెట్ ఇప్పించుకొని వారి ఆశలపై నీల్లు చల్లారని మంద కృష్ణ మాదిగ విమర్శించారు.

తాను దళిత ముసుగు తీసేసి బీజేపీలో చేరానని కడియం శ్రీహరి చెప్పడం విడ్డూరంగా ఉందని మంద కృష్ణ మాదిగ అన్నారు. తాను 30 ఏళ్లుగా దండోరా ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ దళిత సామాజిక వర్గం సమస్యలతో పాటు ఇతరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని తాను అప్పటినుంచి ఇప్పటివరకు ఒకే కండువా వేసుకుంటున్నానని అన్నారు. కడియం శ్రీహరి తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో కండువాలను మార్చాడని కృష్ణ మాదిగ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నాలుగు శాతం ఉన్న రెడ్లకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆరు లోక్‌సభ స్థానాలను ఇప్పటికే కేటాయించిందని మందకృష్ణ మాదిగ అన్నారు. 50 శాతం ఉన్న బీసీలకు రెండు స్థానాలే కేటాయించి, 25 శాతం ఉన్న మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని, అదే రెండు, మూడు శాతం ఉన్న మాలలకు రెండు లోక్‌సభ స్థానాలు కేటాయించిదని పేర్కొన్నారు. మాదిగ ఉప కులమైన బైండ్ల సామాజిక వర్గం ఊరికొక్క కుటుంబ కూడా లేకున్నప్పటికీ ఒక్క లోక్‌సభ స్థానం కేటాయించి మాదిగలకు కాంగ్రెస్ పార్టీ మొండి చేయి చూపిందని మంద కృష్ణ మాదిగ ఆరోపించారు.

మాదిగ సమాజం భవిష్యత్తు కోసం, ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించిన నరేంద్రమోదీని మూడోసారి ప్రధాని చేయడం కోసం లోక్‌సభ ఎన్నికల్లో తాము బీజేపీకి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. మాదిగ సమాజమంతా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని బలపర్చాలని ఆయన కోరారు. వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కడియం కావ్యను చిత్తుగా ఓడించాలని మాదిగలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్, జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు, రాష్ట్ర, జిల్లా నాయకులు జన్ను దినేష్, బొక్కల నారాయణ మాదిగ, కొయ్యడ మల్లేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

మంద కృష్ణ బీజేపీ ఏజెంట్

బీఆర్ఎస్ పరోక్షంగా బీజేపీకి మద్దతు ● కావ్య గెలుపునకు సీపీఐ నాయకులు సహకరించాలి
కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ ఇన్‌చార్జి రేవూరి ప్రకాశ్‌రెడ్డి ● సీపీఐ మద్దతు కోరిన కడియం శ్రీహరి

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 3: మంద కృష్ణ తన వర్గ ప్రయోజనాల కోసం పోరాడకుండా బీజేపీకి ఏజెంట్‌గా మారి మాదిగలకు ద్రోహం చేయాలని చూస్తున్నాడని కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి రేవూరి ప్రకాశ్‌రెడ్డి బుధవారం హనుమకొండలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ నాయకుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడారు.

దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పడగొట్టాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్లలో దేశ ఆర్థిక వనరులను కార్పొరేట్, పెట్టుబడిదారులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని, హిందూత్వ వాదం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తోందన్నారు. మరోవైపు దళితులు, మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగాయని, ఈ క్రమంలోనే దేశంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం సహా ప్రాంతీయ పార్టీలతో ఇండియా కూటమిగా ఏర్పడిందన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ నాయకులు కడియం కావ్య గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు పరోక్షంగా బీజేపీ పార్టీకి మద్దతు పలుకుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి బీజేపీ బీఆర్ఎస్‌ల ఎత్తుగడలను చిత్తు చేయాలని రేవూరి కోరారు.

పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తాం..

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తెలిపారు. బీజేపీ పాలనలో పదేళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజల జీవితాలపై పెనుభారం మోపిందన్నారు. తమ ప్రధాన లక్ష్యం బీజేపీ ఓటమేనని, బీజేపీకి వంత పాడుతున్న బీఆర్ఎస్‌ను కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలలో ఓడిస్తామన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిగా కడియం కావ్యకు టికెట్ వచ్చిన నేపథ్యంలో కావ్య గెలుపునకు కృషి చేస్తామన్నారు. సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.విజయసారథి, నేదునూరి జ్యోతి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, నాయకులు బీఆర్ లెనిన్, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, షేక్ బాషుమియా, పి.సుగుణమ్మ, మద్దెల ఎల్లేష్, తోట బిక్షపతి, కొట్టెపాక రవి, తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతో కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం

కరీంనగర్‌కు ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యం
కరీంనగర్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

కమలాపూర్ (ఎల్కతుర్తి), ఏప్రిల్ 3: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీజేపీతో లోపాయికారి ఒప్పందం పెట్టుకోవడం వల్లనే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థినైన తాను ఓటమి పాలయ్యానని కరీంనగర్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ఆరోపించారు. బుధవారం కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఓ శుభకార్యానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. 2019లో జరిగిన కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ రాలేదన్నారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కి కాంగ్రెస్ మద్దతు ఇచ్చి గెలిపించుకున్నారన్నారు. ఇప్పుడు కూడా ఆదే ధోరణి అవలంస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు కరీంనగర్ లోక్‌సభ అభ్యర్థిని కాంగ్రెస్ ఖరారు చేయకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా కరీంనగర్‌లో ఈ సారి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

ఎంపీగా బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని వినోద్‌కుమార్ అన్నారు. ఉప్పల్ రైల్వే బ్రిడ్జిని తాను ఎంపీగా మంజూరు చేయిస్తే 5 ఏండ్ల పాలనలో బండి సంజయ్ ఎంపీగా కనీసం ట్రాక్‌పై బ్రిడ్జి పనులను పూర్తి చేయించలేదని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పనులపై చర్చించే జడ్పీ సమావేశానికి బండి తన పదవీ కాలంలో ఒక్కసారి కూడా హాజరుకాలేదన్నారు. పార్టీ కోసం తప్ప బండి సంజయ్ ప్రజల కోసం ఏనాడూ పనిచేయలేదని విమర్శించారు. జాతీయ రహదారుల పనులను తాను ఎంపీగా ఉన్నప్పుడు తీసుకువచ్చానన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను చూపించి అవి తానే తీసుకవచ్చానని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. సాగునీరు లేక చేతికందే సమయంలో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును మరమ్మతులు చేయించలేక కేసీఆర్‌ను బదునాం చేసే పనిలో పడ్డారని దుయ్యబట్టారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా ఆయకట్టు చివరివరకు నీరందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు పండించిన వరి ధాన్యానికి ఎంఎస్‌పీ ధరపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించి ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. తాను ప్రజల పక్షాన నిలబడి యావత్ తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో కొట్లాడుతానని పేర్కొన్నారు. ఎంపీగా ఆదరించి లోక్‌సభకు పంపాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జడ్పీటీసీ లాండిగే లక్ష్మణ్‌రావు కళ్యాణి, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్‌రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్రం ఇంద్రసేనారెడ్డి, మాజీ జడ్పీటీసీ మారెపల్లి నవీన్‌కుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, ఉప్పల్ తాజా మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీ తూర్పాటి ఆరుణ క్రాంతి కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ తక్కళ్లపెల్లి సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యలపై ఫిర్యాదు చేయండి..

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

7207908583 నెంబర్‌లో సంప్రదించాలని ఆదేశం

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 3: నగర పాలక సంస్థ పరిధిలో ఇకపై నీటి సమస్యలు, సందేహాలు ఉంటే తమకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బల్దియా పరిధిలో ఇకపై నీటి సమస్యల కోసం ప్రత్యేక ఫోన్ 7207908583 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. 66 డివిజన్‌ల పరిధిలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు నీటి సరఫరా జరిగే సమయాల్లో ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూసారని తెలిపారు.

కాంగ్రెస్ 'అసెంబ్లీ' కో ఆర్డినేటర్ల నియామకం

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 3: వరంగల్ లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు కో-ఆర్డినేటర్లను టీపీసీసీ నియమించింది. ఈ మేరకు బుధవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ నియామకాలను అధికారికంగా ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కో-ఆర్డినేటర్లు బాధ్యతలు నిర్వహిస్తారు.

స్టేషన్ ఘన్‌పూర్ : పింగిళి వెంకట్‌రెడ్డి
వర్ధన్నపేట : కుందురు వెంకట్‌రెడ్డి
పాలకుర్తి : పాలడుగు పద్మ
పరకాల : బి.అశోక్‌రెడ్డి
వరంగల్ పశ్చిమ : ఆరోహి సంగీత
వరంగల్ తూర్పు : జాలి కమలాకర్‌రెడ్డి
భూపాలపల్లి : మార్క్యం విజయ్‌కుమార్

'ప్రేరణ' కలిగించేలా..

విద్యార్థుల కోసం వినూత్న కార్యక్రమం ● 9 నుంచి 12వ తరగతి వారికి అవకాశం
ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ల వారూ అర్హులే ● 15వ తేదీ వరకు దరఖాస్తు గడువు



వాద్‌నగర్‌లోని మ్యూజియం

జనగామ కల్చరల్, ఏప్రిల్ 3: వేసవి సెలవుల్లో విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టి వారిలోని సృజనాత్మకతను వెలికితీయాలే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా 'ప్రేరణ' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తొమ్మిది నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసింది. ఇందు కోసం ఈ నెల 1 నుంచే ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తోంది. ప్రతీ పాఠశాల నుంచి విద్యార్థులు ఇందులో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అధికారులు సూచిస్తున్నారు. ఎంపికైన విద్యార్థులకు గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో శిక్షణ ఇస్తారు.

ముందుగా రిజిస్ట్రేషన్

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో వచ్చే విద్యా సంవత్సరంలో 9 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులు ఆన్‌లైన్ లో ప్రేరణ డాట్ ఎడ్యుకేషన్ డాట్ గవ్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ నెల 15 వరకు ఇందుకు అవకాశం ఉంది. ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

ఎంపిక ఇలా..

విద్యార్థులకు వికసితభారత్/సమాజం, దేశ అభివృద్ధికి నా సహకారం - పాత్ర అనే అంశాలపై వ్యాస రచన, కవితలు, కథలు, పాటలు రాయడం, పెయింటింగ్, కార్టూన్స్ పోటీలు నిర్వహిస్తారు. పాఠశాల స్థాయి ప్రేరణ ఉత్సవ్‌లో మొదటి స్థానంలో నిలిచిన ఒక బాలిక, ఒక బాలుడిని ఎంపిక చేసి వారిద్దరి పేర్లు ప్రేరణ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించాలి. ఆ వివరాలను జిల్లా విద్యాశాఖాధికారికి కూడా సమర్పించాలి. పాఠశాల నుంచి ఇద్దరు చొప్పున రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం వారికి విద్యాశాఖ సహకారంతో శిక్షణ నిర్వహిస్తారు. అందుకు కావలసిన ఖర్చులను కాంపోజిట్ పాఠశాల గ్రాంటు నిధుల నుంచి ఉపయోగించుకోవాలి.

జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్

వరంగల్‌లోని జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ జిల్లా స్థాయి ప్రేరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. జిల్లా లోని అన్ని పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 'ప్రేరణ కార్యక్రమానికి నన్ను ఎందుకు ఎంపిక చేయాలి / దేశం పట్ల నా వైఖరి, వికసిత భారత్ ఎట్ ది రేట్ 2047' అనే అంశాల పై విద్యార్థులకు వ్యాస రచన, కవితలు, కథలు, పాటలు రాయడం, పెయింటింగ్, కార్టూన్స్ పోటీలు నిర్వహిస్తారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఒక బాలిక, ఒక బాలుడు ప్రేరణ కార్యక్రమంలో పాల్గొనడానికి అర్హులు. ఎంపికైన బాలిక యొక్క పాఠశాలకు చెందిన ఒక ఉపాధ్యాయురాలిని గైడ్ టీచర్‌గా పై కార్యక్రమానికి ఎంపిక చేస్తారు.

ప్రయోజనాలు

భారతీయ వసుదైక కుటుంబం, భిన్నత్వంలో ఏకత్వం, మన సాంస్కృతిక వారసత్వం - విలువలు, స్ఫూర్తివంతమైన భారతీయ నాయకుల గురించి విద్యార్థులు తెలుసుకుంటారు. తద్వారా దేశ నిర్మాణానికి తోడ్పడతారు. దృఢమైన నమ్మకంతో శక్తివంతమైన నాయకత్వ లక్షణాలను అనుభవపూర్వకమైన అభ్యాసం ద్వారా అలవర్చుకుంటారు. తద్వారా దేశ ప్రగతికి నిర్మాణాత్మకంగా కృషి చేస్తారు. విద్యార్థులు నైతికతను, ప్రేరణను, సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకుంటారు.

ఏమిటీ వాద్‌నగర్ ప్రత్యేకత

ఇది గుజరాత్ రాష్ట్రంలోని మెహ్సానా జిల్లాలో ఉంది. వాద్‌నగర్ లోని వెర్నాక్యులర్ స్కూల్‌లో భారత ప్రధాని మోదీ విద్యాభ్యాసం జరిగింది. ఈ పాఠశాల 1818 నుంచి 2018 వరకు కొనసాగింది. ప్రస్తుతం ఈ పాఠశాలను ఆర్కియాలాజికల్ మ్యూజియంగా మార్చారు. జిల్లాల నుంచి ఎంపికైన ఇద్దరిని ఈ శిక్షణకు పంపిస్తారు. ఇలా దేశ వ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసి వీరిని ఒక బ్యాచ్ గా వ్యవహరిస్తారు. వాద్‌నగర్ మ్యూజియంలో 8 మంది మెంటార్లు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను ఒకచోట చేర్చి (బ్యాచ్) వారం రోజుల పాటు వారికి అన్ని రకాల నాగరికతలను పరిచయం చేస్తారు. ఇందులో ఐదు రోజులు నిపుణుల ప్రసంగాలు, రెండు రోజుల పాటు క్షేత్ర సందర్శన ఉంటుంది. అనంతరం వీరిని రాయబారులుగా పరిగణిస్తారు.

ప్రేరణ కార్యక్రమ పాఠ్యాంశాలు

1. భారతీయ దేశీయ విజ్ఞానం
2. సాంకేతిక - సృజనాత్మకత
3. స్ఫూర్తిదాయకమైన భారతీయ నాయకులు
4. క్షేత్ర సందర్శనలు
5. యోగా & మెడిటేషన్

విషయ ఆధారిత అంశాలు

1. స్వాభిమానం & వినయం
2. శౌర్యం & సాహసం
3. పరిశ్రమ & సమర్పణం
4. కరుణ & సేవ
5. వైవిధ్యం & ఏకత్వం
6. సత్యనిష్ఠ & శుచితా
7. నవాచారం & జిజ్ఞాస
8. శ్రద్ధ & విశ్వాసం
9. స్వతంత్రత & కర్తవ్యం

ప్రేరణ కార్యక్రమం లక్ష్యాలు

నేను ఎవరు ?
నా దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఏమిటి?
నా దేశం కోసం నేను ఏమి చేయగలను?
పై విషయాలపై విద్యార్థులు అన్వేషించడానికి ఈ కార్యక్రమం అవకాశాలను సృష్టిస్తుంది.

ప్రతీ పాఠశాల భాగస్వామ్యం ఉండాలి..

బొమ్మనబోయిన శ్రీనివాస్, ఏఎంవో



ప్రేరణ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలి. ఇందులో ప్రతీ పాఠశాల భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాల స్థాయిలో ఎంపిక అనంతరం జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తాం. అందుకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం.

భవిష్యత్‌కు ఎంతో ఉపయుక్తం

కె.రాము, డీఈవో, జనగామ



తొలిసారిగా కేంద్ర విద్యాశాఖ ప్రవేశపెట్టిన ప్రేరణ కార్యక్రమంలో ప్రతీ పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థుల పేర్లు ఆన్‌లైన్ లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయుక్తంగా ఉంటుంది.

తాగునీటి సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేకాధికారి

ఉమ్మడి వరంగల్ జిల్లాకు బి.గోపి నియామకం

త్వరలో జిల్లాల్లో పర్యటన.. కలెక్టర్లతో సమీక్ష సమావేశాలు

హనుమకొండ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): తాగునీటి ఎద్దడి ప్రమాదం ముంచుకొస్తుండడంతో అప్రమత్తమైన రాష్ట్రప్రభుత్వం జిల్లాలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు గాను ఉమ్మడి జిల్లాకు ప్రత్యేకాధికారిని నియమించింది. రాష్ట్ర వ్యవసాయ సంచాలకుడు గోపిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన త్వరలో హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ జిల్లాల్లో పర్యటించి తాగునీటి పరిస్థితిని పరిశీలిస్తారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి నిరంతర సరఫరాకు చేసిన ఏర్పాట్లపై ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు నిర్వహిస్తారు. నీటి ఎద్దడి నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేకాధికారి రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు పంపుతారు. అవసరాన్ని బట్టి ఆమేరకు ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా గోపి జూలై నెలాఖరు వరకు కొనసాగుతారు.

సైబర్‌క్రైమ్ డీఎస్పీగా సుభాష్‌బాబు



కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఏప్రిల్ 3: జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ క్రైమ్ డీఎస్పీగా ఎస్. సుభాష్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ మహంకాళి పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీగా విధులు నిర్వర్తించిన ఆయ న్ను భూపాలపల్లి సైబర్‌క్రైమ్ విభాగానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరేను సుభాష్‌బాబు మర్యాద పూర్వకంగా కలిశారు.

రాజ్యాంగాన్ని మార్చుతామనడం దారుణం : ఏవైఎస్

టేకుమట్ల, మార్చి 3: మళ్లీ అధికారంలోకి రాగానే రాజ్యాంగాన్ని మార్చుతామని బీజేపీ నేతలు మాట్లాడటం దారుణమని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య విమర్శించారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మతతత్వాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎంఎల్)-లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య, ఆరకొండ రాజయ్య, సంగి రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

మహదేవపూర్, ఏప్రిల్ 3: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని అడిషనల్ డీఆర్‌డీవో వసుమతి అన్నారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఎఫ్‌ఏలతో ఆమె సమావేశమయ్యారు. పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, నీడ, ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతక ముందు కాళేశ్వరంలోని చేపల చెరువును పరిశీలించారు. నర్సరీల్లోని మొక్కలను పరిశీలించారు. ఆమె వెంట ఉపాధిహామీ ఏపీవో రమేష్, జేఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలులో నిబంధనలు పాటించాలి

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 3: జిల్లాలో రైతులు పండించిన ప్రతి నాణ్యమైన గింజనూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్ సమావేశహాల్‌లో ఆమె అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో బుధవారం శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిస్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని అన్నారు. జిల్లాలో 85వేల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 144ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, సాగుచేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలన్నారు. షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చూడాలని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని 17శాతం కంటే తక్కువ తేమతో కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించుకోవాలన్నారు. ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్‌మిల్లుల వద్ద ఎలాంటి కటింగ్ విధించడానికి వీలులేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ రాంపతి, డీఏవో విజయ్‌చంద్ర, డీసీవో సర్దార్‌సింగ్, వివిధ శాఖల అధికారులు ఎ.రవికుమార్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్

గొత్తికోయలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

జిల్లాలోని గొత్తికోయ గిరిజనులకు ఆరోగ్యంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ములుగులోని ఏరియా ఆస్పత్రిని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. వెంకటాపూర్(రామప్ప) మండల పరిధిలోని తొర్రిచింతలపాడు గొత్తికోయగూడానికి చెందిన బాలింత కవల పిల్లలకు జన్మనివ్వగా ఆమెకు అందుతున్న వైద్యసేవలు, ఆరోగ్య పరిస్థితి కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గొత్తికోయ గిరిజన గ్రామాల్లో మహిళలకు రెవెన్యూ, పోలీస్, వైద్యాధికారుల సమన్వయంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళలు ప్రెగ్నెన్సీ విషయంలో జాగ్రత్తలు పాటించాలని, సొంత వైద్యంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గొత్తికోయ గ్రామాల పట్ల ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు అప్రమత్తంగా ఉండాలని, గర్భిణుల పూర్తి వివరాలను ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో నమోదు చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

కోడ్ అమల్లో ఉన్నా..

కాటారం, ఏప్రిల్ 3: పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేయడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (నియమావళి) అమల్లోకి వచ్చింది. అయితే.. కొన్ని చోట్ల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. గ్రామాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన కొన్ని ఫ్లెక్సీలను అధికారులు తొలగించలేదు. కాటారంలో ఇలాంటి ఫ్లెక్సీయే ఇంకా దర్శనమిస్తుండటమే ఇందుకు నిదర్శనం.



కాటారం గ్రామంలో ఉన్న ఫ్లెక్సీ

కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే..

మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్

మంగపేట, ఏప్రిల్ 3: రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మళ్లీ బీజేపీ గెలిచి మూడోసారి అధికారంలోకి వచ్చి తీరుతుందని ఆ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ విజయం కోసం కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థంగా అమలు చేస్తున్నా కాంగ్రెస్ నాయకులకు అవి కానరావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులది అధికార దాహం తప్ప ప్రజల గురించి పట్టింపు లేదన్నారు. సొంత పార్టీ శ్రేణుల నుంచే వ్యతిరేకత వస్తుందంటే వారు ఎలాంటి నాయకులో ఆలోచించుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగులోతు లక్ష్మణ్‌నాయక్, ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీతారాంనాయక్

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మంగపేట, ఏప్రిల్ 3: మంగపేట రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వాడగూడెం, కత్తిగూడెం, వాగొడ్డుగూడెం, తిమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని చైర్మన్ తోట రమేష్ ప్రారంభించారు. ధాన్యాన్ని రైతులు పూర్తిగా శుద్ధి చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. గ్రేడ్-1 రకానికి క్వింటాకు రూ. 2,203, సాధారణ రకానికి రూ. 2,183 ధరను నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో జగన్నాథరావు, ఏఈవో ఆకా మహేష్‌తో పాటు కొనుగోలు సెంటర్ల ఇన్‌చార్జిలు, సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సెర్ప్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఓంశాంతి గ్రామైక్య సంఘం, మల్లూరులో కృషి గ్రామైక్య సంఘం, గంపోనిగూడెంలో గణనాయక గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ఏపీఎం అప్పారావు ప్రారంభించారు. సీసీలు జనార్దన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేత

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 3: వడ్డెరలకు కార్పొరే షన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వడ్డెర సంఘం నాయకులు మంత్రి ధనసరి సీతక్కకు ములుగులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో బుధవాంం వినతి పత్రం అందజేశారు. ఈసం దర్భంగా తెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్టు జిల్లా అధ్యక్షుడు గండికోటవెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పేర్కొందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో 16కులాలకు కార్పొరేషన్ ఏర్పాటుచేసి వడ్డెర కులాన్ని విస్మరించారని అన్నారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం రాష్ట్రంలోని 119 మంది ఎమ్మెల్యేలు, మంత్రులకు వినతిపత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లెన సారంగపాణి, నాయకులు ఆలకుంట రమేష్, వెంకటేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల ప్రారంభం

చిట్యాల, ఏప్రిల్ 3: మండలంలోని జూకల్లు గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్విక్ వరుణ, దీక్షాధారణ పంచగవ్య ప్రాసన అంకురార్పణ, వాస్తు క్షేత్ర పాలక, నవగ్రహ, సర్వతోభద్ర మండల అగ్నిప్రతిష్ఠాపన, జలాధివాసం, క్షీరాధి వాసాలు, నీరాజన మంత్ర పుష్పాలు తదితర కార్యక్రమాలు అర్చకులు జరిపించారు. ప్రత్యేక పూజలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు సాయిరెడ్డి, రాంరెడ్డి, దేవేందర్‌రెడ్డి, సత్యం, మధు, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపన పూజలో అర్చకులు, గ్రామస్థులు

గుడుంబా తయారీ, విక్రయం నేరం

అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర ప్రసాద్

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఏప్రిల్ 3: గుడుంబా తయారీ, అమ్మకం చట్టరీత్యా నేరమని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర ప్రసాద్ అన్నారు. భూపాలపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని వివిధ గ్రామాల్లో ఎక్సైజ్, డీటీఎఫ్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై సంయుక్తంగా బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ. గుడుంబా సేవించడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. తయారీ, అమ్మకందారులు తమ పద్ధతిని మార్చుకోవాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎక్సైజ్, డీటీఎఫ్ అధికారులు, సిబ్బంది ఆకస్మిక దాడులు ఉంటాయని, ఎవరైనా పట్టుబడితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్షకు కూడా అర్హులు అవుతారని చెప్పారు. దాడుల్లో భాగంగా 30 లీటర్ల గుడుంబా, 1500 లీటర్ల బెల్లపానకాన్ని స్వాధీనం చేసుకొని ఎక్సైజ్ పోలీసులు ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ లింగాచారి, భూపాలపల్లి ఎక్సైజ్ సీఐ రమ్యరెడ్డి, ఎస్సై రబ్బాని, సిబ్బంది రఘుపతి, శ్రీకాంత్, విష్ణు, బాలకృష్ణ, అలీ, సునీల్ తదిత రులు పాల్గొన్నారు.



బెల్లం పానకాన్ని ఎక్సైజ్ సిబ్బందితో ధ్వంసం చేయిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర ప్రసాద్

పోలీసుల ఆధ్వర్యంలో దాడులు

గణపురం: మండలంలోని బస్వరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. సీఐ మల్లేష్, ఎస్సై సాంబమూర్తి ఆధ్వర్యంలో సుమారు 100 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. గుడుంబా తయారు చేసే వారిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిట్యాల, ఏప్రిల్ 3: మండలంలోని కాల్వపల్లి శివారు మానేరు వాగు నుంచి ఇసుకను ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జడల్‌పేట శివారులో పోలీసులు తనిఖీలు చేస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ వద్ద అనుమతి పత్రాలు లేకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం అందుకుతండా గ్రామానికి చెందిన డ్రైవర్, ఓనర్ చిలుముల రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. త

కేటీకే-1 వద్ద ఐఎన్‌టీయూసీ 'బావిబాట'

కాకతీయఖని, ఏప్రిల్ 3: సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-1వ గని ఆవరణలో ఐఎన్‌టీయూసీ నాయకులు బుధవారం బావిబాట కార్యక్రమం చేపట్టారు. కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గని మేనేజర్ వెంకట్రావును కలిసి ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చయ్య, బండి శ్రీనివాస్, చక్రపాణి, సంపత్, సమ్మయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

గోవిందరావుపేట, ఏప్రిల్ 3: మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రమేష్ కుమార్తె పూజ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సమకూర్చిన రూ.5వేల నగదును కుటుంబసభ్యులకు ఆర్థికసాయంగా అందజేశారు. పూజ కుటుంబాన్ని కాంగ్రెస్‌పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు తేళ్ల హరిప్రసాద్, చాపల ఉమాదేవి, వేల్పుగొండ ప్రకాష్, ఏదుల రాధిక, పడిదల సాంబయ్య, బిజ్జా సురేష్, చిక్కుల వెంకటేష్, బల్లెం ముత్తయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి

గోవిందరావుపేట, ఏప్రిల్ 3: వేసవి దృష్ట్యా మండలంలోని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపుహాల్‌లో మండల సర్వసభ్య సమావేశం జరగగా ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా తాగునీరు, విద్యుత్, విద్య, ఐసీడీఎస్, ఈజీఎస్, తదితరశాఖల అధికారులతో పలు సమస్యలపై సమీక్షించారు. విద్యుత్ సరఫరాలో భాగంగా అవసరమైన చోట్ల స్తంభాలు ఏర్పాటుచేసి సమస్యను నివారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సూదిరెడ్డి స్వప్న, ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి, చాపల ఉమాదేవి, గోపిదాసు ఏడుకొండలు, ధరావత్ పూర్ణ, ఎలిశాల స్వరూప, కోఆప్షన్ మెంబర్ మహ్మద్ బాబర్, ఎంపీడీవో జవహర్‌రెడ్డి, ఎంపీవో సాజిదాబేగం, సీడీపీవో మల్లీశ్వరి, వివిధ శాఖల అధికారులు రమేష్, రాజశేఖర్, ప్రసూన, నాగేశ్వర్‌రావు, పి.రమేష్, రేణుక, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన

● సీఎం దిష్టిబొమ్మ దహనం

మహదేవపూర్, ఏప్రిల్ 3: పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు టికెట్లు కేటాయించకపోవడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు మండల కేంద్రంలో బుధవారం నిరసనకు దిగారు. ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్లు, మాలలు కలిసి మాదిగలపై వివక్ష చూపుతున్నారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీలకు కేటాయించిన మూడు స్థానాల్లో ఒక్కటి కూడా మాదిగలకు కేటాయించకపోవడమే ఇందుకు నిదర్శనమని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి రవితేజ, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు తూడిచర్ల దుర్గయ్య, సదానందం, శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ



చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ఎస్పీ శబరీశ్

ములుగు, ఏప్రిల్ 3: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ములుగు మండలం మల్లంపల్లి వద్ద ఏర్పాటుచేసిన చెక్‌పోస్టును ఎస్పీ శబరీశ్ బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి వాహన తనిఖీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా పలు వాహనాలను తనిఖీ చేసిన ఎస్పీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన

జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ సందీప్‌రెడ్డి సైబర్ నేరాలు జరిగే విధానాలను వివరించారు. పార్ట్‌టైం జాబ్స్ పేరుతో నేరగాళ్లు పంపించే లింకులను ఓపెన్ చేయవద్దని తెలిపారు. ప్రతినెలా మొదటి బుధవారం సైబర్ జాగరూకత దివస్‌లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రంజిత్‌కుమార్, సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ యాసిన్, ఎస్సై వెంకటేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా చిరుతల రామాయణం

కాటారం, ఏప్రిల్ 3: మండలంలోని కాటారం జీపీ పరిధి లోని ఇప్పల గూడెంలో చిరుతల రామాయణం వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. గ్రామస్థులు పలువురు వివిధ రకాల పాత్రలను ధరించి పురాణ ఇతిహాసాన్ని కళ్లకు కట్టినట్లు ప్రదర్శిస్తున్నారు. మంగళవారం, బుధ వారం రాత్రి సీతారాముల కల్యాణం వనవాసం, వాలి, సుగ్రీవుల యుద్ధం, కిష్కింధకాండ తదితర ఘట్టాలను ప్రదర్శించగా వందలాదిమంది వీక్షించి ఆనం దించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మాన వుడు ఏ విలువలకు కట్టుబడి ఉండాలో.. ధర్మం, న్యాయం ఎలా పాటిం చాలో తెలియ జెప్పే రామాయణం గొప్ప నైతిక విలువల సార మన్నారు. ఆది మహా కావ్యాన్ని వేల సంవత్సరాలు గడిచినా చిరుతల రామా య ణం రూప లో ప్రదర్శితం కావడం గొప్ప విషయమన్నారు.



రామాయణ పాత్రధారులతో గ్రామస్థులు

డీఎస్పీ జిల్లా కమిటీ ఎన్నిక

గణపురం, ఏప్రిల్ 3: ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ)జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రీజనల్ ఇన్‌చార్జి మేకల సుమన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా కొత్తూరి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కండె రవి, రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా కోగిల జితేందర్, శ్రీనివాస్, కోశాధికారిగా మహర్షి, రత్నాకర్, నాగరాజు, కార్యదర్శులుగా నరేష్, పొనగంటి సతీష్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వివరించారు.

రాష్ట్రస్థాయికి విద్యార్థుల ఎంపిక



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 3: జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులో ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం తెలిపారు. బుధవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కమిషనర్ ఫర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులో ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి మూడు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన టీంకు రూ.25వేలు, ద్వితీయ టీంకు రూ.18వేలు, తృతీయస్థానంలో నిలిచిన టీంకు రూ.10వేల బహుమతితోపాటు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను విద్యార్థులు అందుకున్నట్లు పేర్కొన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ జి.మహేందర్ ఆధ్వర్యంలో ఆర్.రమ్య, వరలక్ష్మి, ఆర్.పావని, జి.దీపిక, బి.శ్రావ్య సమకాలిన తెలుగు దినపత్రికలలో సాహిత్యం-పరిశీలన అనే అంశంపై ప్రాజెక్టు రూపొందించారని, జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కె.రాజేష్, కె.నీలిమ, పి.శిరీష, ఎస్.నిహారిక, పి.పునిత ఇంపాక్ట్ ఆఫ్ పెస్టిసైడ్స్ ఆన్ సాయిల్ ఆర్థోప్రాట్స్ ఇన్ మైజా ఫీల్డ్స్ ఇన్ మదనపల్లి విలేజ్ ఆఫ్ ములుగు డిస్ట్రిక్ట్ అనే అంశంపై ప్రాజెక్టు రూపొందించారని, గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జయశంకర్ ఆధ్వర్యంలో బి.మౌనిక, సీహెచ్.రవళి, బి.నాగరాజు, పి.ధర్మారెడ్డి, పి.శ్రీకాంత్‌లు డిఫరెన్షియల్ ఈక్వేషన్స్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై పరిశోధన ప్రాజెక్టు రూపొందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.రజనీలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

చిట్యాల, ఏప్రిల్ 3: మండల కేంద్రంలోని చింతల్లపల్లిలో బుధవారం పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచీ బోనాన్ని ఎత్తుకుని ఆలయానికి బయల్దేరారు. అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువకుల కేరింతల నడుమ బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు.

సెంట్రల్ లైటింగ్ పనుల ప్రారంభం

కాటారం, ఏప్రిల్ 3: మండల కేంద్రంలోని కాటారం-మంథని రహదారి మధ్యలో, రోడ్డు పక్కన జంక్షన్ల వద్ద హైమాస్ట్ లైట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో జెన్కో సంస్థ సీఎస్ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) కింద సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కోసం రూ.20 లక్షలు మంజూరు చేసింది. దీంతో సుమారు 200 మీటర్లకు పైగా దూరం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం పోల్స్ వేయడానికి డ్రిల్లింగ్ పనులు మొదలయ్యాయి. మండల కేంద్రంలో ఇదివరకే కాటారం-భూపాలపల్లి రహదారిపై జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కాటారం-మంథని రహదారిపై సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు కానుండటంతో వెలుగులు విరజిమ్మనున్నాయి.